# మళ్ళీ మళ్ళీ వసంతాలు

మునిపల్లె లక్ష్మీరమణకుమారి

A

అడల్ట్స్ ఓన్లీ కథ!

ప్రభాత సమయం... పక్షుల కిలకిలలు... పారిజాత సుమ సౌరభాలు... వాతావరణం ఆహ్లాదంగా ఉంది.

పెరట్లో పనిమనిషి పుష్ప అంట్లు తోముతోంది. కాఫీగ్లాసులు పెడదామని వచ్చిన మాధవి ఒకసారి అప్రయత్నంగా తమ బెడ్‌రూమ్ వైపు చూసి, కిటికీలోంచి కనబడ్డ దృశ్యానికి కొయ్యబారిపోయింది.

అక్కడ మాధవి భర్త రంగారావు నిలబడి ఉన్నాడు. అతని ఒంటిమీద టవల్ తప్ప మరోటి లేదు. మాధవి రాకను గమనించలేదులా ఉంది, రంగారావు పుష్పని చూసి ఇకిలిస్తూ, ఒక వెకిలి చేష్ట చేశాడు.

మాధవి షాక్‌లోంచి తేరుకునే లోపలే పుష్ప కాళికలా విజృంభించటం, రంగారావుని బూతులు తిట్టేపోయడం జరిగిపోయాయి.

''నీ జిమ్మడ... నీకు చావురానూ.. దొంగ సచ్చినోడా'' అంటూ తిట్టేస్తోంది పుష్ప.

మాధవి ఆ అయోమయ స్థితిలోనే వంటింట్లోకి నడిచింది. గోడకానుకుని వెక్కి వెక్కి ఏడుస్తూ నిలబడిపోయింది.

''వెధవ్వేషాలేస్తున్నావని పోలీస్ రిపోర్ట్ ఇద్దును. అమ్మగారి మొహం చూసి ఆగిపోయాను'' అంటూ గర్జించింది పుష్ప.


రంగారావు పిల్లిలా మారి గబగబా పాంట్ షర్ట్ వేసుకుని బయటకు వెళ్ళిపోయాడు.

మాధవి శిలలా నిల్చుండిపోయింది. గతం కళ్ళ ముందు కదుల్తోంది.

పాతికేళ్ళ క్రితం.. ఇరవై ఏళ్ళ మాధవికీ, పాతికేళ్ళ రంగారావుకీ పెళ్ళయింది. రంగారావు సరదా మనిషి. చలాకీగా నవ్వుతూ, నవ్విస్తూ హుషారుగా ఉండేవాడు. మాధవికి పెళ్ళంటేనూ, భర్త అంటేనూ అదో మాదిరి భయం ఉండేది. ఎట్లాంటివాడు దొరుకుతాడోనని భయంగా ఉండేది. అందుకు తగ్గట్లు ఆమె స్నేహితురాళ్ళకి దొరికిన వాళ్ళంతా కోపిష్టి మనుషులూ, ఏదో ఒక దుర్వ్యసనం ఉన్నవాళ్ళే. రావుకి ఏ వ్యసనమూ లేదు. ఆఖరికి సిగరెట్, వక్కపొడీ కూడా లేదు.

తొలిరాత్రి.. మాధవి భయంతో సిగ్గుతో ముడుచుకుపోయింది. పాలగ్లాసుతో రాగానే తలుపులు మూసుకున్నాయి. మాధవి గుండె దడదడలాడింది. చేతులు వణికిపోతున్నాయి.

రావునవ్వుతూ ఆమె దగ్గరికి వచ్చాడు. ఏం చేస్తాడోనని భయం. అతను ప్రేమగా ఆమె భయం పోగొట్టాడు. ఆమెతో అపురూపంగా లాలిత్యంగా వ్యవహరించాడు.



ఆ అనుభవం... అపురూపమైన అట్లాంటి మరెన్నో అనుభవాలు. కాలం గడిచి, బిడియం తగ్గిన తర్వాత మాధవి తనూ చిలిపిగా చెలరేగిన క్షణాలు.. ఇద్దరూ ఏకమై స్వర్గాన్నే చవిచూసిన నిమిషాలు.. ఎన్నో.. ఎన్నెన్నో.. ప్రతి రాత్రీ వసంత రాత్రి. ప్రతి పవనం మధుర పరిమళాలు మోసుకొచ్చిన మలయమారుతం. ప్రతీ అనుభవం.. ఇంత హాయి ఇంతకుముందు లేదేమోనన్నట్లు. తినగ తినగ తీపి తిరిగి పెరిగినట్లు... అనగ అనగ రాగమతిశయించి

నట్లు..ఒక్కో రోజూ గడిచిన కొద్దీ అనుభవాల మాధుర్యం రెట్టింపవుతూ వచ్చింది. ఆ తీయదనాల గుర్తుగా బంగారంలాంటి ఇద్దరు బాబులు వాళ్ళ జీవితాల్లోకి ప్రవేశించారు. ఏ అపశ్రుతీ పలకకుండా జీవితం మధుర రాగంలా గడిచిపోయింది. పిల్లలిద్దరూ బాగా చదువుకుని అమెరికా వెళ్ళారు. చక్కటి ఇల్లు, మంచి ఫర్నిచర్, ఏ లోటూ లేని జీవితం. తనంత అదృష్టవంతురాలు మరొకరు లేరనుకునేది మాధవి.

దాదాపు ఆర్నెల్ల క్రితం నుంచీ రావులో మార్పు మొదలయింది. మాధవి అంటే అలక్ష్యం మొదలైంది. అనుకోకుండానే పక్కింటి ఆవిడల్నీ, ఆఫీసులో అమ్మాయిల్నీ అందర్నీ తేరిపార చూడటం మొదలుపెట్టాడు. స్కూటర్ ఉన్నా, దాన్ని ఇంట్లో పెట్టి ఆఫీసుకి బస్సులో పోయి వస్తున్నాడు. బస్సులో ఆడవాళ్ళని రాసుకుని దిగుతున్నాడు.

తిట్టేవాళ్ళు తిట్టి పోస్తుంటారు. రావు పట్టించుకోడు.

''పొరపాటున తగిలింది. ఏం చేయమంటావ్? అంత ఇదైతే ఆటోలో పో'' అని తిరిగి తిడుతున్నాడు.

అక్కడితో అయిపోలేదు. చుట్టుపక్కల ఆడవాళ్ళు ఏ పేరంటానికో పిలవటానికి వస్తే రావు అక్కడ తక్షణం ప్రత్యక్షమైపోతున్నాడు.

''రండి రండి. ఏంటి మెరిసిపోతున్నారు? ఓహో పట్టు చీర కదూ. ఇవాళ మీలో బోలెడు కళ కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది'' అంటూ మాటలు కలుపుతున్నాడు.

ఎన్నో ఏళ్ళనుంచీ తెలుసుకదా అని వాళ్ళు మాట్లాడతారు. అడిగిన దానికి సమాధానం చెప్తారు. రావు వాళ్ళని పోనివ్వకుండా అదేపనిగా వాళ్ళని వాపిరిగా చూస్తూ కళ్ళతో తినేస్తూ చూపులతోనే వాటేస్తూ సందుదొరికితే వాళ్ళని అనుభవించేద్దామా అన్న ఆత్రుత మొహంలో చూపిస్తూ, గడ్డివాము దగ్గర కుక్కలా నోట్లోంచి చొంగ కారుస్తుంటాడు.

వాళ్ళు తిట్టుకుని, లేకుంటే మనసులోనే 'పిచ్చివెధవ' అని నవ్వుకుని, నిష్క్రమిస్తారు.

పనిమనిషి పనిచేస్తుంటే అటే తిరుగుతుంటాడు. తినేసేట్లు చూస్తుంటాడు.

వాళ్ళ కళ్ళల్లో హేళనకి మాధవి మనసు కృంగిపోతుంది. ఎందుకిట్లా చేస్తున్నాడు? ఏం జరిగింది ఇతనికి? ఎందుకిలా మారిపోయాడు? ఏం అర్థంకాక మనసులోనే ఏడుస్తుంది.

అతనే మారతాడులే అని ఆశగా ఎదురు చూస్తోంది. కానీ మారకపోగా మనిషి పిచ్చెత్తినట్లు రెచ్చిపోతున్నాడు. ఈమధ్య కొన్ని వెధవ పన్లు కూడా చేశాడు.

రావుకి మళ్ళీ భక్తి కూడా ఉంది. పొద్దున్నే స్నానం చేసి, విష్ణు సహస్రనామాలు చదివి కానీ కాఫీ కూడా తాగడు. అతనిలో ప్రవేశించిన ఈ అకాల శృంగార పురుషుడు అల్లకల్లోలం చేసి పారేశాడు. భక్తిలో కూడా కల్తీ చేరింది. అతనికి విష్ణు సహస్రనామాలు కంఠతా వచ్చు. మంచి కంఠం కూడా ఉంది. ఉచ్చారణ బాగుంటుంది.

చైతన్య మహాప్రభువు కాలంలో భక్తి వెల్లువెత్తినట్లు ఈరోజుల్లో కూడా ప్రజల్లో భక్తి ఎక్కువైంది. స్త్రీలు, పురుషులు, పిల్లలూ, పెద్దలూ, అమ్మాయిలూ, అబ్బాయిలూ అంతా భక్తి ప్రవాహంలో మునిగి తేలుతున్నారు. రావులోని శృంగార పురుషుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొమ్మని అతన్ని రెచ్చగొట్టాడు.

ఎదురింట్లో పంకజాక్షికి కూడా ఈమధ్య భక్తి ఎక్కువైంది. పంకజాక్షి పొంకంగా ఉంటుంది. ముప్పై అయిదేళ్ళుంటాయి. తన ఇంట్లో వండిన కూరో, పప్పో మాధవికి రుచి చూడమని ఇచ్చిపోతుంటుంది. పంకజాక్షి సెక్సీగా బొడ్డు కింద చీర కట్టి, లోనెక్ జాకెట్‌తో పిటపిటల పిట్టలా తన ఇంట్లోకి వస్తుంటే రంగారావుకి పిచ్చెక్కిపోతోంది. ఆమెని పొందని జీవితం అనవసరం అనిపించింది. ఆమెని ముగ్గులోకి లాగటానికి చిన్న ఎత్తువేసి, భక్తి పాచిక విసిరాడు.

''విష్ణు సహస్రనామాలు చదవరాదూ? మంచి ఫలితం ఉంటుంది'' అన్నాడు ఆరోజు ఆవిడ రాగానే.

''అమ్మో నాకు నోరు తిరుగుతుందా? అవన్నీ ఎలా చదవాలో తెలీదే?'' అంది పంకజాక్షి గుండెల మీద చెయ్యి వేసుకుంటూ.

''నేను నేర్పిస్తాను. రోజూ పొద్దున్నే వచ్చేయండి'' ఆబగా ఆమె గుండెలకేసి చూస్తూ, అక్కడ తన చెయ్యి పడేదెప్పుడా అని ఎదురు చూస్తూ ఆత్రంగా చెప్పాడు రావు.

పంకజాక్షి సరేనంది.

రావు అవకాశాన్ని అంది పుచ్చుకుని విజృంభించేశాడు. పంకజాక్షికి పాఠాలు మొదలయ్యాయి. మొదట్లో ఎందుకైనా మంచిదని చూపుల్తో తృప్తి పడ్డాడు. తర్వాత భక్తి పారవశ్యం నటిస్తూ నేర్పుగా ఆమె పిరుదుల్నీ, తొడల్నీ తాకినా, పంకజాక్షి ఎందుకోమరి పట్టించుకోలేదు. ఆమె నేర్చుకుంటోందని మరో ఇద్దరు ఆడవాళ్ళు తమకూ నేర్పమని ముందుకు వచ్చారు. రంగారావుకి ఇదే బాగుందనిపించింది. ఒకళ్ళు కాకపోతే మరొకళ్ళు

## గ్లామరస్ స్వప్న

గతంలో టీవీ యాంకరింగ్ చేసిన స్వప్నమాధురి ఇప్పుడు తెలుగు చిత్రాల్లో హీరోయిన్‌గా క్రమంగా ఎదుగుతోంది. ముంబయ్ భామలు అసంఖ్యాకంగా వచ్చేస్తున్న టాలీవుడ్‌లో పోటీ బాగానే వున్నప్పటికీ టాలెంట్ వుంటే అవకాశాలు తప్పకుండా వస్తాయనే నమ్మకంతో వున్నానంటుంది స్వప్న. 'రెండు గుండెల చప్పుడు'తో నాయికగా తెరపైకి వచ్చిన స్వప్నమాధురి నటించిన రెండు చిత్రాలు 'సందడే సందడి', 'మన్మథుడు' విజయం సాధించడంతో కెరీర్ ఎంతో ఆశాజనకంగా వుందంటోంది.



పడరా అని ఆశిస్తూ, నిర్విఘ్నంగా పాఠాలు చెపుతున్నాడు.

''వదినా.. ఏం అనుకోనంటే ఒక మాట. మీ ఆయన గురించి జనం చచ్చేట్లు నవ్వుకుంటున్నారు.

ముసలాడు మంత్రాలు నేర్పించటంకన్నా మనల్ని చూడ్డానికీ, తాకటానికీ తాపత్రపడతాడని నవ్వుతున్నారు.

ఆ పంకజాక్షీ వాళ్ళు, ఏదో మొదలుపెట్టాం కాబట్టి కాస్త బాగా రాగానే ఇంక వాడి మొహం చూడం అంటున్నారు'' చెప్పింది పక్కింటి కమల.

మొహం ఎక్కడ పెట్టుకోవాలో తెలీక తంటాలు పడింది మాధవి. కళ్ళల్లోంచి ఉబుకుతున్న నీళ్ళని లోలోపలే తొక్కిపట్టింది.

''మిమ్మల్ని గురించి వాళ్ళంతా చులకనగా మాట్లాడుతుంటే భరించలేకపోతున్నాను.

ఎందుకిలా చేస్తున్నారు?'' ఏడుస్తూ అడిగింది మాధవి.

''ఏం చెయ్యను. నువ్వు పాతబడిపోయావు. నాకెందుకో వాళ్ళు ఆకర్షణీయంగా కనిపిస్తున్నారు'' నిర్మొహమాటంగా జవాబిచ్చాడు రావు.

భూమి బద్దలై, తానందులో కూరుకుపోతే బాగుండుననిపించింది మాధవికి. అతనే మారతాడేమోనన్న ఆశ ఆమెని బతికించింది.

రావు మారలేదు. చివరికి మాధవే మారింది. స్తబ్దుగా, నిరుత్సాహంగా, నిస్సత్తువగా.

ఇవాళ ఆయన చేసింది చూశాక మాధవి గుండె బద్దలైపోయింది. చచ్చిపోదామనిపించింది. ఎక్కడికన్నా పారిపోవాలనిపించింది. ఏదీ చెయ్యలేక శిలలా నిలబడింది.

★ ★ ★

వారం నుంచీ రావుకి ఒంట్లో బాగుండటం లేదు. కాస్త జ్వరం వస్తోంది. ఏవో మందులు వేసుకున్నాడు. లాభం లేదు.

''నాకు తెలిసిన నర్సింగ్‌హోమ్‌లో బాగా చూస్తారు. అక్కడికి వెళదాం'' అన్నాడు మాధవి అన్నయ్య హరనాథ్.

వాళ్ళు ఏవేవో పరీక్షలు చేశారు. రిపోర్ట్స్ వచ్చాయి.

డాక్టర్లు మాధవిని మాత్రం లోపలకు పిల్చి ఏవో మాట్లాడారు. బయటకు వచ్చేసరికి ఆమె మొహం పాలిపోయి ఉండటం గమనించాడు రంగారావు.

''ఏమన్నారు?'' అడిగాడు.

''ఏం లేదు'' మాధవి నీరసంగా చెప్పింది.

డాక్టర్లు రావుని ఆఫీసుకి సెలవు పెట్టమన్నారు. మాధవిలో మార్పు చూసి రావుకి ఏదో అనుమానం కలిగింది. రిపోర్ట్స్‌ని మాధవి జాగ్రత్తగా దాచింది. వాటిని ఆమె చూడకుండా తీసి, తన మిత్రుడైన డాక్టర్‌కి చూపించాడు.

''అయామ్ సారీ. ఎట్లా చెప్పాలో తెలీటం లేదు. ఎయిడ్స్'' అన్నాడతను.

రావు కుప్పకూలిపోయాడు. ఇంటికి ఎట్లా వెళ్ళాడో కూడా తెలీదు.

అవును. తనకున్న స్త్రీ వ్యసనం... ఈమధ్య క్యాంపులకి వెళ్ళినప్పుడు లాడ్జీల్లో చేసిన చిల్లరపనులు...

ఈ జీవితం.. బాల్యం, యవ్వనం, అప్పుడే తొంగి చూస్తున్న వృద్ధాప్యం.. ఇంకా జీవితంలో ఎన్నో అనుభవించాలనీ, అంతవరకూ చూడని కొత్త రుచులు చూడాలనీ ఆశపడితే చివరికి దక్కింది ఈ మాయదారి రోగమూ, భయంకరమైన మరణమూనా?

ఏమిటి ఈ జీవితానికి అర్థం?

అతనికి ఏడుపు వచ్చేస్తోంది. మృత్యువుని ఎదుర్కోవలసి వస్తుందని తెలియటం నిజంగా నరకమే.

రావు చిక్కిపోయాడు. దిగులు పడుతున్నాడు. జ్వరం తగ్గుముఖం పట్టినా, మనోవ్యాధి అతన్ని మింగేస్తోంది.

అతనికి విషయం తెలిసిపోయిందని మాధవికీ, ఆమె అన్న హరనాథ్‌కీ కూడా అర్థమైంది. వాళ్ళు అతని రోగం తమకు అంటకుండా ఉండాలనో ఏమో తప్పుకుని తిరుగుతున్నారు.

పదిహేను రోజులు గడిచిపోయాయి. సెలవు ఇంకో నెల పొడిగించాడు.

నెల అయ్యాక మళ్ళీ తను ఉంటాడా అసలు పొడిగించటానికి... లేకుంటే ఇంకొన్ని నెలలు.. కాకుంటే మరో ఏడాది. అంతే. సోఫాలో కూర్చుని, కప్పుకేసి చూస్తూ నిరాశగా ఆలోచిస్తున్నాడు.

''ఏంటి బావా ఆలోచిస్తున్నావు?'' అడిగాడు అప్పుడే ఇంట్లో అడుగుపెట్టిన హరనాథ్.

''ఏముంది. నా చావు గురించి''

''ఇందులో ఆలోచించేందుకు ఏముంది బావా? పాతబడిపోయిన ఈ దేహం మీద నీకింకా ఎందుకు మమకారం? రోగిష్టి దేహం'' అన్నాడు హరనాథ్.

''కబుర్లు ఎన్నన్నా చెప్పొచ్చు. రోగిష్టో భోగిష్టో. నాకున్న దేహం ఇది. దీన్ని వదిలి వెళ్ళాలంటే బాధగానే ఉంటుంది'' అన్నాడు రంగారావు.

''నీ దేహం పట్ల మోజు బాగానే ఉంది. నువ్వన్నట్లుగా పాతబడ్డా నీ దేహం నీ దేహమే. మరి నీ దేహంలో సగభాగం, నీ అర్థరూపం, నీ అర్థాంగి మీద మమకారం, ఆకర్షణా ఎందుకు నశించాయి బావా?'' అడిగాడు హరనాథ్.

''హరీ. చచ్చినపాముని ఇంకా చంపకు. నా పూర్వప్రవర్తనకి చాలా బాధపడుతున్నాను. కానీ ఏం చెయ్యను? అంతా బాగుంటే, భవిష్యత్తులో మాధవిని ఎంతో బాగా చూసుకునేవాడిని. కానీ ఏం లాభం? ఇప్పుడు నాకు బుద్ధి వచ్చి కూడా ఏం ప్రయోజనం? అంతా మించిపోయింది'' దిగులుగా అన్నాడు రావు.

''ఏమీ మించిపోలేదు బావా. మాధవి నీ ప్రవర్తనకి బాధపడి నాతో మొత్తుకుంటే నేను ఆడిన డ్రామా ఇది.

నీకే రోగమూ లేదు. నువ్వు శుభ్రంగా ఉన్నావు. అయినా నీలో మార్పు వస్తుందని నేను అనుకోను. ఇది శ్మశాన వైరాగ్యం లాంటిదే. నీలాంటి వాళ్ళు కోటిమందిలో ఒక్కరైనా మారతారో లేదో.

నీకు బుద్ధి వస్తుందంటే నేను నమ్మను'' అన్నాడు హరనాథ్.

తనకు రోగం లేదని తెలిసి రంగారావు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయ్యాడు.

''నాకు బుద్ధి వచ్చింది'' అంటూ లెంపలేసుకున్నాడు. అయినా హరనాథ్ మాత్రం తను చెప్పదల్చుకుంది పూర్తిగా చెప్పిగానీ ఊరుకోలేదు.

''నాలుగు రోజులయ్యాక మళ్ళీ నీ కోతిబుద్ధి చూపిస్తావు. అయినా ఇకమీద నువ్వు బుద్ధిగా ఉండకపోతే నీ ఖర్మ. అంతే. మన కాలనీ స్త్రీలంతా ఏకమై నీకు చీపురు కట్టలతో బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నారట. పోలీసు కేసు పెట్టారంటే చస్తావు జాగ్రత్త. జాలిపడి వదిలేశారుగానీ ఇకమీదట ఏమాత్రం సహించరు'' అన్నాడు హరనాథ్ కఠినంగా.

రంగారావు మొహాన కత్తివాటుకి నెత్తురు చుక్క లేదు. మౌనంగా తల వంచుకున్నాడు.

☆

